# Official Spokesperson's response to a media query regarding comments made on recent incidents of violence in Delhi

February 27, 2020

# ఇటీవల ఢిల్లీలో చోటుచేసుకున్న హింసాకాండ ఉదంతాలపై వచ్చిన వ్యాఖ్యల మీద మీడియా ప్రశ్నలకు అధికార ప్రతినిధి స్పందన

ఫిబ్రవరి 27, 2020

**ఇటీవల ఢిల్లీలో చోటుచేసుకున్న హింసాకాండ ఉదంతాలపై వచ్చిన వ్యాఖ్యల మీద మీడియా ప్రశ్నలకు అధికార ప్రతినిధి శ్రీ రవీష్ కుమార్ ఈ విధంగా స్పందించారు,**

“ఇటీవల ఢిల్లీలో చోటుచేసుకున్న హింసాకాండ ఉదంతాల మీద యూఎస్ కమిషన్ ఆన్ ఇంటర్నేషనల్ రెలిజియస్ ఫ్రీడమ్ (యూఎస్సీఐఆర్ఎఫ్), మీడియాలోని కొన్ని వర్గాలు, కొందరు వ్యక్తులు చేసిన వ్యాఖ్యలు మా దృష్టికి వచ్చాయి. ఇవన్నీ కూడా అవాస్తవాలు, తప్పుదోవ పట్టించేవిగాను, ఈ అంశాన్ని రాజకీయం చేయాలన్న లక్ష్యంతో చేసినవిగాను కనిపిస్తున్నాయి. హింసను నివారించేందుకు, తిరిగి సాధారణ పరిస్థితులు, నమ్మకాన్ని నెలకొల్పేందుకు మా భద్రత ఏజెన్సీలు క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్నాయి. సీనియర్ ప్రభుత్వాధికారులు ఈ ప్రక్రియలో చురుగ్గా పాలుపంచుకుంటున్నారు. శాంతి, సౌభ్రాతృత్వాలను కాపాడాలని ప్రజలకు ప్రధాని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి సున్నితమైన పరిస్థితుల్లో బాధ్యతారహితమైన వ్యాఖ్యలు చేయరాదని విజ్ఞప్తి చేస్తున్నాం.”

**న్యూఢిల్లీ**
**ఫిబ్రవరి 27, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.